



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి - 04 సంచిక - 307 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం 17 సెప్టెంబర్ 2024 హైదరాబాద్ పేజీలు : 8 వెల రూ. 6/-

## గతంలో ఐటీతో దేశంలో విప్లవాత్మక మార్పులు

- ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ రివల్యూషన్ దిశగా అడుగులు
- గాంధీనగర్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో చంద్రబాబు





గాంధీనగర్,అక్షర విజేత,

ఆర్థిక సంస్కరణలకు ముందు వృద్ధిరేటు సాధారణంగా ఉండేదని, 1991లో సంస్కరణలు వచ్చిన తర్వాత విప్లవాత్మక మార్పులు వచ్చాయని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో నిర్వహించిన రెన్యువబుల్ ఎనర్జీ ఇన్వెస్టర్స్ మీట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి నలుగురు ఐటీ నిపుణుల్లో ఒక భారత్ వాసి ఉంటున్నారని, ప్రతి నలుగురు భారత్ ఐటీ నిపుణుల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన ఒక వ్యక్తి ఉంటున్నారని చెప్పారు. గతంలో ఐటీ ప్రవేశపెట్టి నప్పుడు విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇప్పుడు గ్రీన్ ఎనర్జీ రెవెల్యూషన్ మొదలైంది. గతంలో విద్యుత్ కోతలు తీవ్రంగా ఉండేవి. ఇవాళ విద్యుత్ రంగంలో గణనీయమైన సంస్కరణలు వచ్చాయి. 2014లో రాష్ట్రంలో సౌర, పవన విద్యుత్ ప్రవేశపెట్టాం. విద్యుత్ బిల్లుల కట్టడికి ఆర్‌ఈతో పాటు కటింగ్ ఎడ్జ్ సాంకేతికత వాడాలి. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. క్లీన్ ఎనర్జీ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయి. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్‌ను ప్రమోట్ చేయాల్సి ఉంది. గ్రిడ్ నిర్వహణకు సమతూకానికి విద్యుత్ రవాణా వ్యవస్థ మెరుగు పర్చాలి. గ్రీన్ ఎనర్జీ కారిడార్లను సరిగా నిర్వహించాల్సి ఉంది. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌ల ద్వారా నేరుగా ట్రాన్స్‌మిషన్ చేయాలని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో ఉత్తమ పారిశ్రామిక విధానాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. తద్వారా ఏపీకి పలు ప్రాజెక్టులు సాధించినట్లు గుర్తు చేశారు. క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్, నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేయాల్సి ఉంది. క్లీన్ ఎనర్జీ సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సి ఉంది. నెడ్ క్యాప్ నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది. ఏపీలో విన్-విన్ర్ విధానంలో భూ సమీకరణ జరుగుతుందని చంద్రబాబు తెలిపారు.

## రాజకీయాలకు దూరంగా యూనివర్సిటీలు

- విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమిస్తాం : లోకేశ్



అక్షర విజేత, అమరావతి,

ఏపీలో గత ఐదేళ్లుగా రాజకీయ పునరావాస కేంద్రాలుగా మారిన విశ్వవిద్యాలయాలను సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దీనిలో భాగంగా రాజకీ యాలకు అతీతంగా విద్యారంగ నిపుణులను వీసీలుగా నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. పరిశోధనపై దృష్టి సారించి, ర్యాంకింగ్స్ మెరుగు పరచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వర్శిటీలను జాతీయ, అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలకు దీటుగా తీర్చిదిద్దాలన్న సంకల్పం ఉన్న ఆచార్యుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇందుకు సంబంధించి దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 28 చివరి తేదీ అని ఆయన తన ఎక్స్(ట్విటర్)లో తెలిపారు.

## విశాఖలో వందేభారత్ ప్రారంభం



- త్వరలోనే రైల్వేజోన్‌కు శంకుస్థాపన
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



విశాఖపట్నం అక్షర విజేత,

విశాఖ రాయపూర్ (దుర్గ్ ) వందేభారత్ రైల్‌ను సోమవారం విశాఖ రైల్వేస్టేషన్‌లో జెండా ఊపి కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. ఈ నెల 20 నుంచి రెగ్యులర్ సర్వీస్‌గా విశాఖ - రాయ్‌పూర్ వందే భారత్ తిరగనున్నది. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... విశాఖపట్నం మీదుగా నడిచే నాల్గో వందే భారత్ రైలు ఇదని చెప్పారు. రైల్వే ద్వారా దేశంలో అభివృద్ధి శరవేగంగా జరిగిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విశాఖలో మూడు వందే భరత్ రైళ్లను ప్రారంభించినట్లు తెలిపారు. దేశంలో పూర్తి కెపాసిటీతో నడుస్తున్న రైల్ విశాఖ-సికింద్రాబాద్ వందే భారత్ అని అన్నారు. ఇక విశాఖ- రాయాపూర్ వందే భారత్ మూడు రాష్ట్రాల నుంచి నడుస్తోందని వివరించారు. పూర్తిగా గిరిజన ప్రాంతాల్లో నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఇదని తెలిపారు. పార్వతీపురంలో స్టాప్ ఏర్పాటు చేశామని అన్నారు. భారత దేశంలోని మూడు రాష్ట్ర రాజధానుల్లో ఈ ట్రైన్ ఆగుతుందని వివరించారు. 14లక్షల ఉద్యోగులు ఉన్న సంస్థ రైళ్లను అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అతి త్వరలో విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్‌కు భూమి పూజ చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. ఇదిలావుంటే రైల్వేజోన్‌కు త్వరలోనే 2

## ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహణ

- వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తింపు అందుకున్న పవన్



అక్షర విజేత, అమరావతి,

ఏపీలో ఆగస్టు 23న రికార్డు స్థాయిలో ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహించారు. దీన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఈ మేరకు రికార్డు ధ్రువపత్రాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అందజేశారు. పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లోనే ప్రపంచ రికార్డు నమోదైంది. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. స్వపరిపాలన ఆకాంక్ష ప్రయాణంలో కొత్త మైలురాయి ఆనందంగా ఉందని అన్నారు. ఇందులో భాగస్వాములైన అధికారులు, స్థానిక సంస్థలు, 2

## అమరావతికి ఎలాంటి ముప్పు లేదు

- వరదల ముప్పు లేకుండా రిజర్వాయర్ల నిర్మాణం
- నీటిని నిల్వ చేసుకునేలా ప్రణాళికలు
- మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి



విజయవాడ,అక్షర విజేత,

బుడమేరు వరద ఉధృతికి ఎంతో మంది ప్రజలు ఇబ్బంది పడ్డారని మంత్రి నారాయణ అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాజధాని ప్రాంతం మునిగిపోయిందని వైసీపీ

## ఆంధ్రా, తెలంగాణ పేరుతో రాజకీయాలు

- అలాంటి వారి కుట్రలు భగ్నం చేస్తాం: దానం

తిరుమల, అక్షర విజేత,

ఆంధ్రా, తెలంగాణ అంటూ చేసే కుట్రలను భగ్నం చేస్తామని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు భారాసకు తగిన బుద్ధి చెప్తారని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. తిరుమల శ్రీవారిని వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన అరెకపూడి

2లో



# విశాఖిలో వందేభారత్ ప్రారంభం

భూమిపూజ జరగనుందని తెలిపారు. దసరా తర్వాత మంచి రోజు చూసుకుని పనులు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్ల ఉత్తరాంధ్ర రైల్వే జోన్ కోసం పదేళ్లుగా జరుగుతున్న ప్రయత్నాలకు సాకారం లభించిందన్నారు. వందే భారత్ స్లీపర్ రైళ్ళను నడిపి ప్రపంచానికి మేకిన్ ఇండియా కెపాసిటీ చూపిస్తామన్నారు. ప్రస్తుతం రైల్వేలు, పౌర విమానయాన సంస్థలు పోటీపడి పనిచేస్తున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇప్పటికే జోన్ హెడ్ క్వార్టర్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించింది. ముడసర్లోవ దగ్గర 52 ఎకరాలను రైల్వేశాఖ కు జిల్లా యంత్రాగం అప్పగించింది. రాష్ట్ర విభజన సమయంలో జోన్ అంశాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకుంది. ఈ మేరకు 2019 ఫిబ్రవరి 27న భారత ప్రభుత్వం ఈ జోన్ ఏర్పాటును ప్రకటించింది. విజయవాడ, గుంటూరు, గుంతకల్ రైల్వే డివిజన్లు ఇందులో భాగంగా ఉంటాయి. వాల్తేర్ డివిజన్‌తో కూడిన రైల్వేజోన్ ఇవ్వాలని ఉత్తరాంధ్ర ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి.

## ఒకేరోజు 13,326 చోట్ల గ్రామ సభలు నిర్వహణ

అభినందనలు తెలిపారు. గ్రామసభలో పాల్గొని దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ వ్యాప్తంగా ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు 13,326 గ్రామ పంచాయతీల్లో గ్రామ సభలు ఏపీ ప్రభుత్వం నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద ఎత్తున గ్రామ సభలను నిర్వహించడాన్ని వరల్డ్ రికార్డ్స్ యూనియన్ గుర్తించింది. ఇందుకు సంబంధించిన రికార్డ్ పత్రాన్ని, మెడల్‌ను సోమవారం ఉదయం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ అఫిషియల్ రికార్డ్స్ మేనేజర్ క్రిస్టఫర్ టేలర్ క్రాఫ్ట్ అందజేశారు. ఒకే రోజు ఈ స్థాయిలో ప్రజల భాగస్వామ్యంతో సభలు నిర్వహించడం అతి పెద్ద గ్రామ పాలనగా గుర్తిస్తున్నట్లు వరల్డ్ రికార్డ్స్ యూనియన్ ప్రతినిధి తెలియజేశాడు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు ప్రపంచ రికార్డు వరించడం పట్ల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

## నేత్రపర్వంగా పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు



అక్షర విజేత,విజయవాడ,

తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయంలో పవిత్రోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా మొదటిరోజు పద్మావతి అమ్మవారికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉత్సవర్లను ఆలయం నుంచి యాగశాలకు వేంచేపు చేశారు. అనంతరం ద్వారతోరణ ధ్వజకుంభ ఆవాహనం, చక్రాధి మండలపూజ, చతుస్థానార్చన, అగ్నిప్రతిష్ఠ, పవిత్రప్రతిష్ఠ నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణస్వామి మండపంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. పసుపు, చందనం, పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లతో, వివిధ రకాల ఫలాలతో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారికి విశేషంగా అలంకారం చేశారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటి ఈఓ గోవింద రాజన్, ఏఈవో రమేష్, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు సుభాష్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై కేసు.. కీలక చర్యలు తీసుకున్న జనసేన పార్టీ..!

అక్షర విజేత,విజయవాడ,

కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌పై జనసేన పార్టీ చర్యలు చేపట్టింది. లైంగిక వేధింపుల ఆరోపణల నేపథ్యంలో ఆయనపై పోలీసు కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జనసేన ఆయనను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది. ఆయనపై రాయదుర్గం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైన నేపథ్యంలో పార్టీ నాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఓ ప్రకటనలో తెలిపింది. తక్షణం నిర్ణయం అమలులోకి వస్తుందని పార్టీ వేముల అజయ్ కుమార్ ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. కొంతకాలంగా తనను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని ఓ మహిళ పోలీసులను ఆశ్రయించింది. ఈ క్రమంలో రాయదుర్గం పోలీసులు జానీ మాస్టర్‌పై సెక్షన్ 376, 506, 323(2) కింద కేసులు నమోదు చేశారు. కేసు విచారణను నార్సింగ్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. అవుట్ డోర్ షూటింగ్ సమయంలో నార్సింగ్‌లోని తన నివాసంలో తనను పలుసార్లు లైంగిక వేధించాడని బాధితురాలు ఆరోపించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన బాధితురాలు గత ఆరునెలలుగా జానీ మాస్టర్ వద్ద అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పని చేస్తున్నది. చెన్నై, ముంబయి, హైదరాబాద్ సహా పలు నగరాల్లో అవుట్ డోర్ షూటింగ్‌కు వెళ్లిన సందర్భాల్లో వేధింపులకు పాల్పడ్డాడని.. లైంగిక దాడికి పాల్పడడంతో పాటు గాయపరిచాడని.. నార్సింగ్‌లోని తన ఇంటికి వచ్చి ఇబ్బందులకు గురి చేసినట్లు ఆరోపించింది.

# అమరావతికి ఎలాంటి ముప్పు లేదు

అసత్య ప్రచారాలు చేసిందని.. రాజధాని పరిసర ప్రాంతాలకి ఎలాంటి ముప్పు లేదని స్పష్టం చేశారు. రాజధాని నిర్మాణానికి ఇలాంటి ఇబ్బందులు తలేత్తకుండా మూడు వాగులని స్టోరేజ్ కెపాసిటీ పెంచుతున్నా మని.. అందులో భాగంగా కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కెనాల్స్‌ను డిజైన్ చేస్తున్నామని తెలిపారు. వచ్చే రెండు నెలలో టెండర్లు వేసి పనులు ప్రారంభించి వచ్చే వర్షాకాలం లోపు పూర్తి చేస్తామని తెలిపారు. కెనాల్స్ కాకుండా ఇంకా రిజర్వాయర్స్‌ను కూడా డిజైన్ చేయటం జరుగుతుందన్నారు. ఎక్కువ వరద వస్తే రిజర్వాయర్స్‌కు పంపించటం జరుగుతుందన్నారు. ఇలాంటివి చేయటం వల్ల అమరావతి రాజధానికి ఎలాంటి ముప్పు ఉండదన్నారు. కరకట్టను నాలుగులైన్లతో గతంలో డిజైన్ చేశామన్నారు. ఐకాన్ బిల్డింగ్స్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవని ఐఐటీ నిపుణులు నివేదిక ఇచ్చారన్నారు. ఃాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ అనేది 80 శాతం పూర్తి చేయటం జరిగిందని చెప్పారు. రైతులకు కౌలు చెల్లింపు అనేది ఒకటి క్లియర్ చేయటం జరిగిందని.. ల్యాండ్ పూలింగ్‌పై డౌట్స్ ఉన్నాయని రైతులు అడిగారన్నారు. వాటిపై క్లారిటీ వస్తే భూములు ఇవ్వటానికి ముందుకి వస్తామని రైతులు మాట్లాడారని మంత్రి నారాయణ పేర్కొన్నారు. అమరావతి చాలా సురక్షితంగా ఉంది.. భవిష్యత్‌లో కృష్ణా నదికి 15 లక్షల క్యూసెక్కుల నీరు వచ్చినా ఎలాంటి ఇబ్బంది లేకుండా.. సురక్షితంగా ఉండేలా ప్లాన్ చేస్తున్నాం అన్నారు మంత్రి నారాయణ.. వరదల వల్ల అమరావతికి ఎలాంటి ఇబ్బంది లేదని స్పష్టం చేసిన ఆయన.. అనవసర ప్రచారం నమ్మవద్దు

అన్నారు.. బుడమేరు వల్ల ఎలాంటి ఇబ్బందులు లేవు.. కొండవీటి వాగు వల్ల కూడా ఇబ్బంది లేదన్నారు.. అమరావతి చాలా సురక్షితంగా ఉందన్నారు.. ఇక,




కొండవీటి వాగు, పాల వాగులపై త్వరలో టెండర్లు పిలిచి పనులు చేస్తాం అన్నారు. కాగా, ఓవైపు కృష్ణానదిలో భారీ వరద.. బుడమేరు కాలువకు గండ్లు.. ఇంకోవైపు భారీ వర్షంతో విజయవాడ అతలాకుతలం అయిన విషయం విదితమే.. దీంతో.. అమరావతి రాజధానిపై కూడా కొంత ప్రచారం జరిగిన నేపథ్యంలో.. దానిపై క్లారిటీ ఇచ్చారు మంత్రి నారాయణ.

# ఇంకా క్లిష్టంగానే బోట్ల తొలగింపు ప్రక్రియ

### - కొత్తకొత్త ప్లాన్లతో బోట్లను తొలగించే ప్రణాళికలు

అక్షర విజేత,విజయవాడ,

వరదల కారణంగా కొట్టుకొచ్చిన బోట్ల తొలగింపు పక్రియ కష్టతరంగా మారింది. ఇప్పటి వరకు ఎన్నో రకాలుగా బోట్లను తొలగించేందుకు అధికారులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండాపోంది. అయిన్పటికీ ప్రయత్నాలను వీడటం లేదు. కొత్తకొత్త ప్లాన్లతో బోట్లను తొలగించేందుకు చూస్తున్నారు. కాగా.. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అటు కృష్ణా నది.. ఇటు బుడమేరు.. మరోవైపు మున్నేరు ఉప్పొంగి ప్రవహించాయి. దీంతో విజయవాడ పరిసర ప్రాంతాలు నీట మునిగాయి. ఇక నీటి ప్రవాహ ధాటికి ఒడ్డున నిలిపిన భారీ పడవలు సైతం కొట్టుకొచ్చాయి. ఓ మూడు భారీ సైజు పడవలు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీ గేట్లకు అడ్డం పడ్డాయి. దీంతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడింది. ఈ పడవలను తొలగించేందుకు ప్రభుత్వం అబ్బులు టీమ్‌ను ఏర్పాటు చేసింది. అబ్బులు టీమ్ ఈ పడవలను తొలగించేందుకు ప్రయత్నిస్తోంది. ప్రకాశం బ్యారేజ్ వద్ద పడవల తొలగింపు కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. బోటును ముందుకు లాగే పక్రియను ప్రస్తుతానికి సిబ్బంది నిలివేశారు. బ్యారేజీ వెనక ఉన్న సేఫ్టీ వాల్‌ను బోటు ఢీ కొడితే లాగడం కష్టమని నిపుణులు భావిస్తున్నారు. దీనితో కొత్త విధానం అమలు చేసేందుకు టీంలు సిద్ధమయ్యాయి. రెండు కార్గో బోట్లపై మూడు ఇనప గడ్డర్లను సిబ్బంది అమర్చింది. ఇనుప గడ్డర్లు కదలకుండా బోట్లకు వెల్డింగ్ చేశారు. నీటిలో మునిగి ఉన్న బోటుకు ఇనప గడ్డర్లకు రోప్ లాక్ చేసే విధంగా భారీ హుక్కులు ఏర్పాటు చేశారు. ఒక బోటును బ్యారేజ్ గేట్ల వైపు, మరో బోటును నది వైపు ఉంచి నీటిలో ఉన్న బోటుకు ఇనప రోప్ తగిలించి గడ్డర్లు లాక్ చేయాలని నిర్ణయించారు.

ఆ బోట్ల సహాయంతో మునిగిన బోట్, గొల్లపూడి వైపు తీసుకెళ్లేందుకు ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. మరోవైపు నదిలో చిక్కుకున్న పడవ నీటిలో మునిగిపోవడంతో రెస్క్యూకి ఆటంకం కలిగింది. లాగే కొద్దీ రోప్, క్రేన్‌పై బరువు పెరుగుతోంది. గేట్లకు అడ్డం పడిన పడవను ప్రకాశం బ్యారేజీ వద్ద నుంచి పది అడుగులు ముందకు తీసుకువచ్చారు. అయితే, నీట మునిగిన పడవను కూడా బయటకు తీసేందుకు రెస్క్యూటీమ్ ప్రయత్నాలు చేస్తోంది. అండర్ వాటర్ ఆపరేషన్ ఇంకా పూర్తి కాలేదు. నీటిలో ఒత్తిడి ఎక్కువగా ఉండటంతో బోటును పూర్తిగా కట్ చేయలేకపోతోంది డైవింగ్ టీమ్. ప్రవాహ ఉధృతి కూడా డైవర్లకు ఇబ్బందిగా మారింది. కట్ చేసిన రంధ్రాల నుంచి పడవలోకి నీరు చేరుతోంది. దీంతో కటింగ్ పక్రియను నిలిపివేసి.. భారీ రోప్ సహాయంతో ఒడ్డుకు లాగే ప్రయత్నం చేస్తున్నారు. అయితే, ఇక్కడా చిక్కే ఎదురవుతోంది. పొజిషన్ నుంచి పడవ అస్సలు కదలడం లేదు. ప్రకాశం బ్యారేజీని ఢీకొట్టిన బోట్లను తొలగించేందుకు హెచ్ బ్లాక్ ఆపరేషన్ ప్రారంభమైంది. నీళ్లలో నుంచి బోట్లను తొలగించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్‌కు అడ్డం పడిన బోట్ల తొలగింపు..

### కొర్లయ్యపేటలో ఘనంగా " శ్రీ సిద్ధి వినాయక " ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

# వినాయకుని నిమజ్జనోత్సవం

### - వేలంలో వినాయకుడి లడ్డూను 27,600 రూపాయలకు సొంతం చేసుకున్న మేరుగు సంజీవ్, కాంచన దంపతులు

అక్షర విజేత, పాయకరావుపేట.

మండలంలోని పాల్మేన్ పేట పంచాయతీ కొర్లయ్యపేటలో సోమవారం వినాయకుడి నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. తమ ఇష్ట దైవమైన వినాయకుడిని భారీ ప్రత్యేక పూజలు, ఊరేగింపు, డిజె సౌండ్స్ తో పెద్ద సంఖ్యలో యువకులు హాజరై ఉత్సాహంగా కొర్లయ్యపేట బీచ్ లో గణేశుడిని నిమజ్జనం చేశారు. గ్రామంలోని " శ్రీ సిద్ధి వినాయక " ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ సెంటర్ వద్ద గణేశుని మండపం ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ నవరాత్రులు అన్ని రోజులూ పెద్ద సంఖ్యలో భక్తులు వినాయకుడి మండపం వద్దకు విచ్చేసి లంబోదరుడిని దర్శించుకున్నారు. కోరిన కోర్కెలు తీర్చే వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా ఉత్సవం ముగింపు సంధర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన వేలంలో గ్రామానికి చెందిన మేరుగు సంజీవ్, కాంచన దంపతులు వినాయకుని లడ్డూను 27,600 రూపాయలకు పాడుకొని లడ్డూను సొంతం చేసుకున్నారు. ఈ సంధర్భంగా గణేశుని లడ్డూను ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా మేరుగు సంజీవ్ దంపతుల ఇంటికి తీసుకొని వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో " శ్రీ సిద్ధి వినాయక " ఉత్సవ కమిటీ సభ్యులు దైలపల్లి బాబూజీ, వంకా శివ, సూరాడ నల్లబాబు, మైలపల్లి పెద్ద కాసులు, మైలపల్లి శ్రీనివాస్, మైలపల్లి చిన్న కాసులు, సింగిరి రమణ, మైలపల్లి శివాజీ, వంకా ధనబాబు, పిరిమళ్ల అమ్మోరియ్య, సూరాడ అప్పలరాజు, పిరిమళ్ల దేవుడు, పిర్ల రమణ, మైలపల్లి అప్పలరాజు, పిరమళ్ల వెంకట సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జరిగిన అన్ని రోజులూ ఈ ఉత్సవ మండపం వద్ద సూరాడ దేవుడు ఆధ్వర్యంలో గణేశునికి పూజా కార్యక్రమాలు, ధూప దీప నైవేద్యాలు నిర్వహించారు.





## తాగు నీటి సమస్యను తీర్చిన జనసేన నాయకుడు

పాతపట్నం అక్షర విజేత,

పాతపట్నం మండలం సింగుపురం గ్రామంలో కొన్ని వీధులకు తాగునీరు సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జనసేన నాయకులు ఏనుగుతల వైకుంఠరావు దృష్టికి గ్రామ వాసులు తాగునీటి సమస్యను తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందిస్తూ సింగుపురం గ్రామంలో సొంత డబ్బులతో సుమారు రూ.2 లక్షల 50వేల రూపాయలతో బోర్ వేయించి, పలు వీధులకు కుళాయిలు ద్వారా నీటి సరఫరా సౌకర్యం ఏర్పాటు చేసి వారి దాహార్తిని తీర్చారు. వైకుంఠరావు చేసిన పనులకు సింగుపురం గ్రామ ప్రజలు సంతోషం వ్యక్త పరుస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు ఏనుగుతల వైకుంఠరావుతో పాటు కూటమి సభ్యులు ఎస్.రమణారావు, పడ్డ లోకేశ్వరరావు, ఆర్.మాధవరావు, టి. లక్ష్మణరావు, ఎస్.వాసు, టి.ఆనంద్, ఆర్.ప్రసాద్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నిత్యావసరాలు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు





అక్షర విజేత మైలవరం ప్రతినిధి
ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్, ఆరుద్ర అంక వరప్రసాద్ గారి 10 వ వర్ధంతి సందర్భంగా విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి రామరాజ్య నగర్ లో వరద బాధితుల సహాయార్థం నిత్యవసర వస్తువులు బియ్యం మరియు కూరగాయలు పంపిణీ కార్యక్రమంలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదివారం పాల్గొన్నారు.మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి,సౌజన్యంతో అక్కడి వరద బాధితులకు నిత్యవసర వస్తువులను స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామ్మోహనరావు (గాంధీ), టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# మానవతావాది పెనుమత్స సుబ్బరాజు దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు









అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ దేవరపల్లి మండలం ఎర్నాగూడెం గ్రామంలో శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మానవతావాది పెన్మెత్స సుబ్బరాజు45వ జన్మదిన సందర్భంగా పెనుమత్స సుబ్బరాజు, కీర్తి దంపతులకు ఇరగవరం వేద పండితులచే వేదవచన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు అనంతరం వృద్ధులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేసిన పెనుమత్స సుబ్బరాజు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# 14 మందిపై తేనెటీగల దాడి

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి
రాయదుర్గం పట్టణంలో గొంది చెరువు ఏరియాలో విందు భోజనానికి వెళ్లిన ఒకే కుటుంబ సభ్యులు 14 మందిపై తేనెటీగలు దాడి చేశాయి. ఆదివారం సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో ఈ సంఘటన చోటుచేసుకుంది.గణేశ్, చరణ్, రోహిత్, జ్ఞానేష్, మల్లికార్జున, రమేష్, నాగేష్, శంకర్, అప్పన్న, సురేష్, రాజశేఖర్, మంజునాథ, పి.మంజునాథ, పవన్. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.కుటుంబ సభ్యులు ఆదివారం కావడంతో విందు భోజనానికి వెళ్లినా సందర్భంగా ఈ సంఘటన చోటు చేసుకుంది



# చిలకలూరిపేట శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన: దేవినేని ఉమామహేశ్వర రావు....

అక్షర విజేత చిలకలూరిపేట
గుంటూరు జిల్లా చిలకలూరిపేట శాసనసభ్యులు శ్రీ పత్తిపాటి పుల్లారావు గారి తల్లి గారు నారాయణమ్మ ఇటీవల అకాల మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర గారు పరామర్శించారు. సోమవారం నాడు చిలకలూరిపేట వారి స్వగృహం నందు నారాయణమ్మ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



## లక్ష్మీ గణపతి హెూమంలో పాల్గొన్న గోపాలపురం.ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు

అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంద యాదవోలు గ్రామం లో జరిగిన.లక్ష్మీ గణపతి హెూమం మరియు పూజా కార్యక్రమం లో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు . ఆయన వెంట తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఆంద్రూ అనిల్. యాదవులు తెలుగుదేశం నాయకులు నుదురు మాటి శ్రీనివాస్. తదితర ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## దాతృత్వం కలిగిన ప్రాంతం గోపాలపురం నియోజకవర్గం పెనుమత్స సుబ్బరాజు సేదాతృత్వం కలిగిన ప్రాంతం వలు మార్గదర్శకం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



అక్షర విజేత, దేవరపల్లి
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త తెలుగుదేశం నాయకులు పెనుమత్స సుబ్బరాజు చేస్తున్న సేవలను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కొని ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఈ ప్రాంతంలో ప్రజలు నాయకులు సమాజం పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండి ఎవరికి కష్ట వచ్చినా స్పందించే గుణమున్న గోపాలపురం నియోజకవర్గం శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించడం పట్ల గర్వపడుతుంటానని మద్దిపాటి వెంకటరాజు అన్నారునియోజకవర్గంలోని ప్రాంతాల్లో మధ్యతరగతి దిగువ మధ్యతరగతి నిరుపేద కుటుంబాలకు నేనున్నాను అంటూ ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలు చేస్తున్న స్నేహితులు సన్నిహితులు పెన్మెత్స సుబ్బరాజు ఉచిత అంబులెన్స్ ఆక్సిజన్ తదితర సేవలు సమాజానికి అందిస్తూ మార్గదర్శకులుగా నిలుస్తున్నారని తన పుట్టినరోజు సందర్భంగా మెగా ఆరోగ్య శిబిరం జిఎస్ఎల్ వారి సౌజన్యంతో 16విభాగాల వైద్యులచే ప్రజలకు వైద్య సేవలు అందించే బృహత్తర కార్యక్రమాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ వారి సౌజన్యంతో మెగా బ్లడ్ క్యాంప్ నిర్వహించడం ద్వారా ఆయన మానవత్వ విలువలు సమాజానికి పరిమళిస్తున్నాయని మద్దిపాటి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఆంద్రు అనిల్, ముళ్ళపూడి దొరైజి చౌదరి, గద్దె శ్రీనివాసరావు, బొల్లిన భాస్కర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 18న గోపాలపురం నియోజకవర్గస్థాయి పోటీలు దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎం తిరుమల దాసు. అప్పారావు

అక్షర విజేత, దేవరపల్లి
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి అంబటి సత్యనారాయణ రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల18.09.2024 తేదీన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14, అండర్ 17 బాల, బాలికలకు గోపాలపురం. నియోజకవర్గ స్థాయి అథ్లెటిక్స్, యోగా,చెస్,షటిల్ బ్యాడ్మింటన్,లో ఎంపికలు. నిర్వహిస్తారని. ఎంఈఓ లు ఎం తిరుమల దాసు, అప్పారావులు. తెలియజేశారు..ఈ పోటీలలో గోపాలపురం, నల్లజర్ల,,దేవరపల్లి మండల లో ప్రతిభ కనబరచిన క్రీడాకారులు ,మరియు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. 19.09.2024 దుద్దుకురు ఉన్నత పాటశాలలో ఖో ఖో,కబడ్డీ, వాలీబాల్ పోటీలకు,ఎంపికలు జరుగుతాయని తెలిపారు.

# ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు








**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నాగూడెం గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త తెలుగుదేశం నాయకులు పెనుమత్స సుబ్బరాజు కీర్తి దంపతుల సౌజన్యంతో స్థానిక ఆర్ కన్వెన్షన్ హాల్ నందు సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. దాత పెనుమత్స సుబ్బరాజు దంపతులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ క్యాంపు కు రాజమహేంద్రవరం జిఎస్ఎల్ వైద్యులు ఆధ్వర్యంలో ఈ మెడికల్ క్యాంపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అంద్రు అనిల్, ముళ్ళపూడి దొరైజి చౌదరి, గద్దె శ్రీనివాసరావు,బి నాగరాజు. తదితర మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ ఉచిత మెగా క్యాంపునకు దేవరపల్లి మండల పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు







**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం ఎర్నగూడెం గ్రామంలో ఆర్ కన్వెన్షన్ హాల్ నందు సోమవారం ఎన్టీఆర్ ట్రస్ట్ సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు. రక్తదానం చేసిన నాయకులను కార్యకర్తలను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామికవేత్త పెనుమత్స సుబ్బరాజు, తదితర తెలుగుదేశం నాయకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అంద్రు అనిల్, ముళ్ళపూడి దొరాజి చౌదరి, గద్దె శ్రీనివాసరావు, బొల్లిన భాస్కర్. తదితర దేవరపల్లి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గౌరీపట్నం పిహెచ్సీ పరిధిలో నులిపురుగుల నిర్మూల కార్యక్రమం సిహెచ్ఓ ఏ కృష్ణుడు

**అక్షర విజేత, దేవరపల్లి**
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గౌరీపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద సోమవారం నులిపురుగుల నిర్మూల కార్యక్రమం పై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులో సిహెచ్ఓ ఏ కృష్ణుడు మాట్లాడుతూ. ఒకటి నుండి 19 సంవత్సరాల వయసుగల బాలబాలికలకు తమ కడుపులో నులిపురుగులు ఉంటే ఆకలి మందగిస్తుందని, పోషకాహార లోపం, రక్తహీనత, వాంతులు, వికారం, కడుపునొప్పి తదితర సమస్యలు తలెత్తేయని, నీ వయసు కలిగిన బాలభాలకు తప్పనిసరిగా ఈ మందును నమిలి మింగాలని సూచించారు. ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో రెండుసార్లు ఈ నులిపురుగులు నివారణ కు ఆల్బెండా జోలం మందులు.పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో 4093 మంది బాల, బాలికలకు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 20 స్కూలు, 20 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని వారికి తమ సిబ్బంది ద్వారా ఈ మాత్రలను పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో వి. అశోక్ వర్ధన్, ఎంపీహెచ్ఎస్ కేజేఏఎం జెస్సీ కే జే ఎం జెస్సి. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



## విజయవాడ వరద బాధితులకు 4,200 కేజీల బియ్యం సేకరించిన జనసైనికులు


## నియోజవర్గ ఇన్చార్జ్ డి సువర్ణ రాజుకు అందజేత

**అక్షర విజేత, దేవరపల్లి**
గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం ఎర్నగూడెం గ్రామం నుండి వరద బాధితుల కొరకు బియ్యం సహాయం చేయాలన్నా ఉద్దేశంతో జనసేన పార్టీ ఇంచార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు పిలుపుమేరకు సేకరించిన బియ్యాన్ని దేవరపల్లి కార్యాలయంలో సువర్ణ రాజు , మండల జనసేన అధ్యక్షులు కాట్నం గణేష్ ఆధ్వర్యంలో 1000 కేజీలు బియ్యాన్ని అందజేయడం జరిగింది. యాదవోలు గ్రామం నుండి అని శెట్టి శ్రీనివాస్ వారి ఆధ్వర్యంలో 2200 కేజీలు, గౌరీపట్నం గ్రామం నుండి ఆ గ్రామ అధ్యక్షులు రామకృష్ణ ఆధ్వర్యంలో 1000 కేజీలు, దేవరపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇన్చార్జ్ డి సువర్ణరాజుకి జన సైనికులు అందజేశారు.



## మానవతావాది పెనుమత్స సుబ్బరాజుకు అభినందనలు మానవతా రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ

**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం.దేవరపల్లి మండలం యర్నగూడెం ఆర్ కన్వెన్షన్ హాల్లో మానవత వాది మరియు సేవా తత్పరుడు పి. సుబ్బరాజు జన్మదినం సందర్భంగా కాశి విశ్వనాధుని పట్టు కండువా వేసి మరియు స్వామివారి ప్రసాదం అందించి అభినందనలు తెలియజేసిన రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ, ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవరపల్లి మండల మానవత యూనిట్ కి ఏడు లక్షల రూపాయలు విలువ చేసే అంతిమ యాత్రలో పార్థివదేహాలను తరలించి శాంతిరథం (కైలాస రథం) అందిస్తున్నందుకు రాష్ట్ర మానవత స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల మానవత మాజీ అధ్యక్షులు ఈడుపుగంటి నాగేశ్వరరావు, గద్దె శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



## అత్యంత భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ వేడుకలు

**అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి**
రాయదుర్గం పట్టణంలో సోమవారం ముస్లింలు మిలాద్ ఉన్. నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బళ్ళారి రోడ్డులో గల దర్గా నుంచి భారీ ఊరేగింపు నిర్వహించారు. మక్కా మసీదు నమూనాలతో జెండాలు చేత బట్టి ముస్లింలు పెద్ద సంఖ్యలో ఊరేగింపులో పాల్గొన్నారు.మత పెద్దలు మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు ప్రత్యేకతను పాటల ద్వారా వివరిస్తూ ఈ ఊరేగింపులో అగ్ర భాగాన నడిచారు. చిన్నారులు, వృద్ధులు సైతం ఈ వేడుకల్లో పాల్గొన్నారు. బళ్లారి రోడ్డు, ఆత్మకూరు వీధి, ఊరువాకిలి, వినాయక కూడలి, లక్ష్మీబజార్ మీదుగా ఈ ఊరేగింపు చేపట్టారు. రాయదుర్గం అర్బన్ సిఐ జయనాయక్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.



# నేడు ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం

## ఓజోన్ పరిరక్షణ మనందరి బాధ్యత

**- మొక్కలు నాటి సంరక్షిద్దాం**
**- సామాజిక కార్యకర్త బి. ఎం. నాదల్.**




అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి

అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజవర్గం
ప్రతి ఒక్కరు మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడాలని సామాజిక కార్యకర్త బి ఎం నాదల్. అన్నారు.1994లో,ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 16న అంతర్జాతీయ ఓజోన్ పొరను పరిరక్షణ దినంగా ప్రకటించింది, 1987లో ఓజోన్ పొరను క్షీణింపజేసే పదార్థాలపై మాంట్రియల్ ప్రోటోకాల్ సంతకం చేసిన తేదీని గుర్తుచేస్తుంది భూమి మీద ప్రతి ప్రాణి బ్రతకడానికి ముఖ్య కారణం సూర్యుడు. సూర్యుని నుండి వెలుతురు, వేడి, భూమికి చేరుతున్నాయి. దీని వలన రాత్రి పగలు ఏర్పడి జీవులు మనుగడ సాగిస్తున్నాయి. సూర్యుడి నుండి వచ్చే సూర్యరశ్మి వల్లే ఈ భూమిపై ప్రకృతి గమనం సాగుతోంది. వెలుతురు వేడితో పాటుగా సూర్యుని నుండి జీవులకు హాని కలిగించే అతి నీలలోహిత కిరణాలు భూమిపై నేరుగా పడితే సకల జీవరాశుల మనుగడకు ప్రమాదమే. అలా జరగకుండా మనందరినీ కాపాడుతోంది భూమి చుట్టూ వాతావరణంలో ఆవహించి ఉన్నది ఓజోన్ పొర భూమిపైన వ్యాపించి వున్న గాలి పొరను వాతావరణం అంటారు. ఇది సుమారు 1000 కిలోమీటర్ల వరకు వ్యాపించి ఉంటుంది. దీనిని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, మీసో ఆవరణం , ఉష్ణ ఆవరణం, ఎక్సో ఆవరణం, అనే ఐదు పొరలుగా వర్గీకరించారు. స్ట్రాటో ఆవరణంలోని 17 నుంచి 48 కిలోమీటర్ల ఎత్తులో సహజంగా తయారైన ఓజోన్ పొర ఉంటుంది. ఇది లేత నీలి రంగులో ఉండి, సూర్యుని నుండి వెలువడే ప్రమాదకరమైన అతి నీలలోహిత కిరణాలను భూమిపైన పడకుండా జీవులను కాపాడుతూ, ఓజోన్ పొర జీవావరణానికి ఒక 'రక్షక కవచం'లా పని చేస్తుంది.ప్రకృతి వనరుల రక్షణకై పోరాటం చేయాలని ఓజోన్ పొర రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని నిర్వహించారు పర్యావరణ పరిరక్షణకు ప్రకృతి నియమాలకు కట్టుబడి ఉండాలని రాయదుర్గం సామాజిక కార్యకర్త బి ఎం నాదల్ తెలియజేశారు

# కర్నూలు అడ్వకేట్ బార్ అసోసియేషన్‌కు బిఎస్ఎస్ విజ్ఞప్తి!

అక్షర విజేత కర్నూల్ జిల్లా బ్యూరో:
78 ఏళ్ల స్వాతంత్ర్యంలో కర్నూలు జిల్లా కల్లుకుంట గ్రామంలో, అత్యంత అవమానీయమైన ఘటన గురించి చట్టబద్ధంగా మొదటి నుంచి బి.ఎస్.ఎస్ తన గళాన్ని విప్పుతోనే ఉంది. అందులో భాగంగా నేడు కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి బాధితురాలు మాదిగ గోవిందమ్మ తరపున న్యాయవాదులందరూ అండగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ బి.ఎస్.ఎస్ అధ్యక్షుడు రామతీర్థం అమరేష్ ఆధారాలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.ఈ విషయం పై కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణమూర్తి అనుకూలంగా స్పందిస్తూ,ఇది అత్యంత దారుణమైన ఘటన అని ప్రతి న్యాయవాది తనవంతుగా బాధితురాలకు సాయంగా ఉండాలని కోరారు. ఈ సమావేశంలో అడ్వకేట్ మోహన్,చార్లెస్,ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.





BSS
Bahujan Samakya Samithi
Ramatheertham Amaresh — K. Sunil Kumar — Kakarla Chandra Sekhar

Though it is well defined under SC, ST POA Act 1989 that the marginalized communities should not be targeted in such or any brutal way, this incident is one of the land-mark incident which emphasizes the serious punishments and enactments in SC,ST POA Act 1989. Though police have registered FIR 95/2024 on the accused, it is nothing but a first-aid treatment for heart-attack attack on SC community by hundreds of accused in front of police itself.

Therefore, We sincerely request Hon'ble President, Kurnool Bar Association & advocates may be pleased to not to file any bail petitions for any of the accused ... appear on behalf of them during the trial and to appear on behalf of victim/s fam... until they get expeditious justice or any legal support/aid to victim/s family whic... deem fit and proper in the circumstances of this inhumane incident in Kallakunta Village, PeddakadaburMandal, Kurnool Dt.

Yours obediently
(RamateerthamAmaresh)
BSS AP President

Enclosures:
1. FIR Copy 95/2024
2. Tens of Paper Clippings
3. Victim Present Condition Photograph
4. Some Incident Photographs



BSS
Bahujan Samakya Samithi

To,
Sri.B.Krishna Murthy,
Sr.Advocate,
President,
Kurnool Bar Association,

Dated:16-09-2024

Sub: Disgraceful Attack on SC Women Kallakunta Village, Kurnool Dt - ... FIR 95/2024 in Peddakadubur P.S - Request for all Advocates - Not to file Bail Petitions for the Accused & for Non-appearance in the trial ...

Sir,
We would like to kindly bring it to your kind notice about the shameful incident after 77 years of independence in our India, which has attracted thousands of social organizations, tens of parties and even national media too.

# అన్ని దానముల కన్నా అన్నదానం గొప్పది...

**మావుళ్ళమ్మ అమ్మవారి ఉపాలయము గణపతిన వరాత్రులో భాగంగా విగ్నేశ్వ రస్వామి స్వామి వారి అన్న సమారాధన ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు...**

అక్షరవిజేత,భీమవరం:
శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానము యొక్క ఉపాలయము అయినా శ్రీ విగ్నేశ్వరస్వామి స్వామి వారి గణపతి నవరాత్రుల మహోత్య వాలలో భాగంగా ఈ రోజు అన్నదాన కార్యక్రమం స్థానిక భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు ప్రారంభించినారు.ఆలయ ప్రధానార్చ కులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ వీరికి పూజలు నిర్వహిం చినారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరావు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.తదుపరి శ్రీ స్వామి వారి నిమజ్జన కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ శాశన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు తనయుడు కొయ్యే సుందరరాజు ప్రారం భించినారు ఆలయసహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ వీరికి ప్రసాదాలు శేషవస్త్రం అందచేసినారు.






# వరద బాధితులకు గార్మెంట్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

అక్షర విజేత రాయదుర్గం ప్రతినిధి
రాయదుర్గం పట్టణంలోని రెడీమేడ్ గార్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితులకు రూ. 3.20 లక్షలు నగదు డిడి , రూ. 15 లక్షలు విలువ చేసే 5 వేలు జీన్స్ ప్యాంట్లను రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులుకు సోమవారం అందించారు. గార్మెంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షుడు టంకశాల హనుమంత, కార్యవర్గ సభ్యులు రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు సమక్షంలో ముఖ్యమంత్రి సహాయనిధికి నగదు డిడి అందజేశారు.రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ మాట్లాడుతూ 2014 -2019 మధ్య కాలంలో తెదేపా హయంలో గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారు. గార్మెంట్ పరిశ్రమ కరోనా కష్ట కాలం నుండి సంక్షోభంలో పడిపోయిందన్నారు. గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వ నిధులతో మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు.వ్యవసాయం తర్వాత జీవనోపాధిగా ఉన్న గార్మెంట్ పరిశ్రమ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించేందుకు బాధ్యత వహిస్తామన్నారు. సక్రమంగా నిర్వహణ లేని టెక్స్ టైల్ పార్క్ నిర్వహణతోపాటు జీవనోపాధికి ఉపయోగపడేలా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి పాటుపడతామన్నారు.
విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయము, జీన్స్ దుస్తులు అందజేసిన రాయదుర్గం గార్మెంట్స్ అసోసియేషన్ సభ్యులకు, యజమానులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గార్మెంట్స్ అసోసియేషన్ టి. హనుమంతు ప్రెసిడెంట్. బి. శ్రీనివాసులు సెక్రెటరీ కె బి. మురళీకృష్ణ వైస్ ప్రెసిడెంట్ జి వెంకటేశులు. క్యాషియర్ కార్యవర్గ సభ్యులు, యజమానులు పాల్గొన్నారు.





# అక్టోబర్ 25 ,26 తేదీల్లో ఎస్ ఆర్ కే ఆర్‌లో జాతీయ స్థాయిలో హ్యాక్తాన్ పోటీలు...

అక్షరవిజేత,భీమవరం :
స్థానిక ఎస్ ఆర్ కె ఆర్ ఇంజ నీరింగ్ కళాశాల కోడింగ్ క్లబ్ ఆధ్వర్యంలో అక్టోబర్ 25 ,26 తేదీలలో " హే కోవర్ ఫ్లో 2024" పేరిట 24 గంటల హేక్తాన్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళి కృష్ణంరాజు చెప్పారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ను కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు సోమవారం కళాశాలలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విడుదల చేశారు. వెబ్ సైట్ ను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోడింగ్ క్లబ్ కన్వీనర్ కే డేవిడ్ రాజు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న హేక్తాన్ లో మూడు ప్రధాన అంశాలపై ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. వాటిలో వ్యవసాయం, ఆరోగ్య భద్రత, ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ అనే అంశాలపై నిర్వహించే హ్యాక్తాన్ లో 30 వేల రూపాయల విలువైన ప్రైజెస్ కూడా విజేతలకు అందించ నున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ వి చంద్రశేఖర్, ఐటీ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణమ్మ రాజు, కోడింగ్ గ్రూప్ సభ్యులు తధితరులు పాల్గొన్నారు.



# దళిత మహిళను వివస్త్రను చేసి
# కట్టేసిన దుశ్చర్య సంఘటనపై లోతైన విచారణ జరపాలి







**అక్షర విజేత ఎమ్మిగనూరు:**
ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నవీన్ మాదిగ ఎమ్మిగనూరు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితురాలు మాదిగ గోవిందమ్మ ను కలిసి జరిగిన సంఘటన గురించి పూర్తిగా ఆమె ద్వారా విషయం తెలుసుకొని అనంతరం ఆయన మాట్లాడుతూపెద్దకడుబూరు మండలం కల్లుకుంట గ్రామంలో మానవ మృగాల రూపంలో ఆధిపత్య కులస్తులు తయారయ్యి ఒంటరిగా ఉన్న దళిత విధవరాలు మహిళ అయినా గోవిందమ్మను ఎత్తుకు వెళ్లి బీసీ కులస్తుల ఇంట్లో కట్టివేసి ఆమె ను వివస్త్రను చేసి కుట్ర పన్ని శారీరక హింసలకు పాల్పడి అవమానకరంగా పైశాచిక ఆనందం పొందిన ఆధిపత్య బిసి కులస్తులు ఇంత నీ ఛాతి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని.ఇటువంటి హేయమైన సంఘటన సభ్య సమాజంలో మన మధ్యనే జరుగుతుందంటే దళితులు ఎంత అవమానకరమైన జీవితం ఇప్పటికీ అనుభవిస్తున్నారో ఈ సంఘటన ద్వారా అర్థం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన పై నిందితులతోపాటు గ్రామానికి చెందిన కొంతమంది ఆధిపత్య కులాలను కూడా విచారణ జరిపి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దాది పోగు నవీన్ మాదిగఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి హరిజన జయన్న మాదిగ ఏపి ఎంఆర్పిఎస్ జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ ఏపీ ఎంఆర్పిఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గం ఇన్చార్జి మద్రి జయరాజు మాదిగ .ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు మీనిగా నాగేష్ మాదిగ ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల రంగన్న నేపాల్ మాదిగ ఎమ్మిగనూరు టౌన్ అధ్యక్షులు కదిరి కోట రంగన్న ఎమ్మిగనూరు తాలూకా ఉపాధ్యక్షులు మద్రి సురేష్ఎమ్మిగనూరు తాలూక కార్యదర్శి మద్రి విజయ్ మాదిగఎమ్మిగనూరు మండల కార్యదర్శి ఆరెకంటి రాజు మాదిగగోనెగండ్ల మండల అధ్యక్షులు మునెప్ప గుడికల్ ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాటమనేని భానుప్రసాద్ వరద బాధితుల సహాయార్థం

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**
ఎన్టీఆర్ జిల్లా,విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కాటమనేని భానుప్రసాద్ బుడమేరు వరద బాధితుల సహాయార్థం రెండు లక్షల రూపాయలు అందించగా వాటితో దాదాపు 300కుటుంబాలకు నిత్యావసర వస్తువులు సమకూర్చి ఈ రోజు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, చేతుల మీదుగా లబ్ధిదారులకు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిగురుపాటి శంకరరావు, జీకే ప్రసాద్, నూతులపాటి వెంకటేశ్వరావు (నారద ), బొర్రా తిరుపతిరావు, నూతులపాటి శివరాం, నూతులపాటి శివరామకృష్ణ, మన్నే రవి, మన్నే నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా " ఎం.ఎస్.సుబ్బలక్ష్మి 108వ జయంతి...

**అక్షర విజేత విజయనగరం ప్రతినిధి :**
కొత్తగ్రహారంలో గల రోటరీ దశిగి పేర్రాజు మ్యూజిక్ అకాడమీలో సోమవారం ఎం.ఎస్.సుబ్బలక్ష్మి 108వ జయంతి ఘనంగా జరిగింది. రోటరీ ద్వారం నరసింగరావు స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ అధ్యక్షులు ఉసిరికల చంద్రశేఖర్ రావు, అకాడమీ కోశాధికారి గుండ వీరభద్ర రావు, అకాడమీ ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక రవి, ఎం.ఎస్.సుబ్బలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకను ప్రారంభించారు. ప్రిన్సిపాల్ రవి ఎం.ఎస్.సుబ్బలక్ష్మి గూర్చి విద్యార్థులకు తెలియజేసారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంగీతం బాగా నేర్చుకొని సుబ్బలక్ష్మి గారిని ఆదర్శంగా తీసుకొని, సంగీతం తో పాటు, సుప్రభాతం, విష్ణుసహస్రనామం, హనుమాన్ చాలీసా పఠనం చేస్తూ ఆధ్యాత్మికతను కూడా అలవాటు చేసుకోవాలని తెలియజేసారు. అధ్యాపకులు రవికుమార్, వంశీకృష్ణ, శారద, భానుహర్ష, మహేశ్వర రావు, బాలాజిస్వామి, విద్యార్థులు, తల్లితండ్రులు, సంగీతాభిమానులు పాల్గొన్నారు...



# ఘంటశాల పాటలతో అలరించిన..వినూత్న కార్యక్రమం

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
కొన్ని కార్యక్రమాలు నిత్యం ఒకే విధంగా నిర్వహిస్తారు. అలాగే ఈవెంట్లు కూడా మూసలోపోసినట్లు ఉంటాయి. కానీ, ఆదివారం రాత్రి స్థానిక ఆర్య సోమయాజుల కాశీపతి స్మారక భవనంలో, ఘంటశాల స్మారక కళాపీఠం ఆ కోవ నుంచి కొత్తగా ఆలోచన చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసింది. ప్రసిద్ధ గాయకులు ఘంటశాల పాటల కార్యక్రమం కాకుండా ఘంటసాల గానావధానం, ఘంటసాల గాన లహరి, ఘంటసాల జీవిత చరిత్రలోని కొన్ని ముఖ్య ఘట్టాలతో లఘు నాటికలు, ఘంటసాల పాటలతో కబడ్డీ, ఘంటసాల పాటలతో అంత్యాక్షరి నిర్వహించారు. ముఖ్యంగా 'ఆహనా పెళ్ళి అంట..' మాయాబజారులోని పాటకు నృత్యం అందించారు. అలాగే ఘంటసాల పాటలతో కబడ్డిని కళాకారులే క్రీడాకారులుగా మారి ఒక విన్నూత్న కార్యక్రమంగా ప్రేక్షకులని రక్తి కట్టించారు., ఈ కార్యక్రమం విశాఖ వాస్తవ్యులు సయ్యద్ రహీంతుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో కె. రామ్మూర్తి, ఎస్. రహంతుల్లా, ఎస్. శివప్రసాద్, జి. నానాజి, సి. హెచ్. నందగోపాల్, హసీబ్, బి. అరుణకుమారి, ఎస్. సత్యవాణి, కల్యాణి, బి. హెచ్.సావిత్రి, శోభారాణి, డి. పద్మజ, జి. సూర్యకుమారి తదితర కళాకారుల గానం రసవత్తరంగా సాగింది. కార్యక్రమంలో ఘంటసాల స్మారక కళాపీఠం అధ్యక్షులు గ్రంధి విష్ణుమూర్తి, కార్యదర్శి ధవళ సర్వేశ్వరరావు, కోశాధికారి వై.వి.వి. సత్య నారాయణ, వ్యవస్థాపక అధ్యక్షులు ఎం. భీష్మారావు తదితరులు పాల్గొన్నారు.



# అవార్డు గ్రహీత..చంద్రకళకు అభినందనలు

**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
జిల్లాకు చెందిన ఉపాధ్యాయురాలు మల్లా చంద్రకళను ఎపి.యమ్.పి.ఎ రాష్ట్ర స్థాయి అవార్డు వరించింది. ఆంధ్ర ప్రదేశ్ ఎంఈడి అసోసియేషన్ 2024 విద్యా సంవత్సరానికి బెస్ట్ టీచర్ ఎడ్యుకేటర్ అవార్డు ఎపి ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ డి. దయానంద రెడ్డి చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో హెజికియ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆంగ్ల విభాగంలో పనిచేస్తున్న చంద్రకళకు అవార్డు రావడం పట్ల పలువురు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.




# మతసామరస్యానికి ప్రతీకగా ...
## "ఈద్ మిలాద్ ఉన్ నబీ": జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

### మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన ముస్లిం, హిందూ కుటుంబాలు

**అక్షరవిజేత:విజయనగరం**
ప్రతినిధి:జిల్లాలో 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా జిల్లా కేంద్రంలోను, ఇతర ప్రాంతాల్లోను ముస్లిం సోదరులు చేపట్టిన ర్యాలీలు ప్రశాంతంగా ముగిసాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. మహహ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మహ్మద్ ప్రవక్తను స్మరించుకొంటూ ముస్లిం సోదరులు 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగను భక్తి, శ్రద్ధలతో నిర్వహి ంచుకున్నారు. పట్టణంలో చేపట్టిన భారీ ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి యుతంగా నిర్వహించి, మత సామం స్యానికి ప్రతీకగా ముస్లిం - హిందూ సోదరులు నిలిచారని వకుల్ జిందల్ తెలిపారు.'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మసీదులు వద్ద ముందుగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా ఎస్.కోట, రాజాం, కొత్తవలన, బొబ్బిలి, విజయనగరం మరియు ఇతర ప్రాంతాల్లో 'ఈద్ మిలాద్ ఉన్ నబీ' పండగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీలు నిర్వహిస్తారని స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అందించిన ముందస్తు సమాచారంతో ర్యాలీల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ చర్యలు చేపట్టిందన్నారు. విజయనగరం పట్టణం అబాదవీధి నుండి ప్రారంభమైన ర్యాలీ కోట జంక్షన్, సింహాచలం మేడ, బాలాజీ జంక్షన్, ఆర్టీసి కాంప్లెక్స్, రైల్వే స్టేషను రోడ్డు, కన్యకా పరమేశ్వరి టెంపుల్, గంట స్థంభం, పైడి తల్లమ్మ టెంపుల్, మూడు లాంతర్లు మీదుగా తిరిగి అబాదవీధికి చేరిందన్నారు. ఈ ర్యాలీలో సుమారు 1500మంది ముస్లిం సోదరులు పాల్గొనగా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, భారీ ర్యాలీని శాంతియుతంగా ముగిసేలాగ, వాహనాల రాకపోకలకు ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖ బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేపట్టిందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలియజేశారు.బందోబస్తులో విజయనగరం 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ఎస్ఐలు ప్రసన్న కుమార్, నరేష్, హరిబాబు నాయుడు, సుదర్శనరావు, సూర్య కుమారి, దుర్గాప్రసాద్, వీర జనార్ధన్, చిన్నారావు, లోవరాజు, శంబంగి రవి, ఎ.మహేశ్వర రాజు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విజయనగరం జిల్లాకు జాతీయ
# స్థాయి ట్కెక్వాండో పోటీలలో పథకాల పంట



**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
ఈనెల 8వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగిన జాతీయ సబ్ జూనియర్ ట్కెక్వాండో పోటీలు ఉత్తరప్రదేశ్‌లో ఆగ్రాలో జరిగింది. ఈ పోటీలలో విజయనగరం కి చెందిన క్రీడాకారులు 8 మెడల్స్ సాధించారు. కే.సాహిత్య - 1 గోల్డ్ 1 బ్రాంజ్, పీ. పునీత్ - 1 సిల్వర్ 2 బ్రాంజ్, వి.కుషాల్ - 1 సిల్వర్ 1 బ్రాంజ్, ఎస్.సాత్విక్ - 1 సిల్వర్. సాధించి విజేతలుగా నిలిచారు. ఈ క్రీడాకారులను రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అభినందించారు. రాబోయే ఇతర జాతీయ మరియు అంతర్జాతీయ పోటీలలో పాల్గొని జిల్లాకు, అలాగే రాష్ట్రానికి పేరు తేవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్కెక్వాండో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గురాన అయ్యలు, సిహెచ్ వేణుగోపాల్‌రావు,అవనాపు విజయ్, సుభాష్‌చంద్రబోస్, కోచ్‌లు సిహెచ్ యశస్విని, గోపి, గగన్ పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

# చైతన్య భారతి నాటక పరిషత్ వారిచే ఈఎన్టీ వైద్య శస్త్ర చికిత్స నిపుణులు మధుసూదన్ రావుకు సత్కారం...

## భీమవరం చైతన్య భారతి నాటక పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు భగవాన్...

**అక్షరవిజేత,భీమవరం:**
భీమవరం చైతన్య భారతి నాటక పరిషత్ కార్యాల యంకు విచ్చేసిన మధు సూదన్ రావును పరిషత్ అధ్యక్షులు రాయప్రోలు భగవాన్, కార్యదర్శి మంతెన రామ్ కుమర్ రాజు, కోశాధికారి బొండా రాంబాబు సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు స్వాగతం పలికి సత్కరించారు.ఈఎన్టీ వైద్య శస్త్ర చికిత్స నిపుణులు మధుసూదన రావు మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న సాటి మనిషికి మనకు చేతనైనంత సహాయం చేయడం సామాజిక బాధ్యత అని, సమాజానికి ఏమైనా సేవా చేస్తున్నానని ప్రతి మనిషి ప్రశ్నించుకోవాలని ప్రముఖ ఈఎన్ టి వైద్య శస్త్ర చికిత్స నిపుణులు మధుమణి సూపర్ స్పెషలిటీ హాస్పటల్ డా మధుసూదన్ రావు (నంద్యా ల) అన్నారు.అనంతరం పరిషత్ అధ్యక్షులు భగవాన్ మాట్లాడుతూ ఒక మంచి వ్యక్తి పరిచయం అవ్వడం మా అదృష్టంమని, వారి కుటుంబంలో 6 గురిలో 5 డాక్టర్వేనని, ఒకరు ఛార్టర్డ్ అక్కౌంటెన్ట్, నగరంలో మునిసిపాలిటీ నుండి 8 ఎకరాలు సేకరించి ఇంటింటికి తిరిగి సుమారు రూ. 3 కోట్ల సేకరించి వారి ట్రస్ట్ నుండి రూ 25 లక్షల ఇచ్చి "కైలాస ధామం" ఏర్పాటు చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ప్రతి ఏడాది జూలై నెలాఖరులోని 7 రోజులు ఈఎన్ టి ఆపరేషన్



ఏదైన ఉచితంగా చేస్తారని, ప్రతి సంవత్సరం కళాకారుల ను గౌరవిస్తారని, ఇలాంటి వ్యక్తిని గౌరవించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. కార్యక్రమం లో రాయప్రోలు శ్రీనివాస మూర్తి, డా కత్రెడ్డి సత్యనా రాయణ, నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, కోట్ల నాని, కనగర్ల రామకృష్ణ, కొండేటి శివకుమార్, పెన్నాడ శ్రీను, వడుపు గోపి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణవ్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యేమద్దిపాటి





**అక్షర విజేత, దేవరపల్లి**
తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో తెలుగుదేశం నాయకులు కొలకలూరి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రణవ్ డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్ను సోమవారం సాయంత్రం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రారంభించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల మన్ననలు పొందాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ యూనిట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి అధ్యక్షుడు కోయిలమూడి చినబాబు, మాజీ జెడ్పిటిసి కే సుధారాణి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆంధ్రు అనిల్, తెలుగుదేశం నాయకులు సుంకర దుర్గారావు, దుద్దుకూరు మాజీ సర్పంచ్ కె సౌదామని తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీతివంతమైన పాలనకు శాసనసభ్యురాలు దివ్య ప్రతిరూపం

# ఇసుక అక్రమార్కులకు అడ్డుకట్ట వేసిన శాసన సభ్యురాలు దివ్య

**అక్షర విజేత కోటనందూరు.**
నీతివంతమయిన పాలనకు ఎమ్మెల్యే యనమల దివ్య ప్రతిరూపంగా నిలిచారు టున్నారూ తాండవా పరివాహక ప్రాంతం ప్రజలు.గత ఐదేళ్ళ పాలనలో ఇసుకాసురులు తాండవ నదిలోని ఇసుకను పండేసీ జేబులు నింపుకుని కోట్లు వెనకేసుకు న్నారు దారణం ఏమిటంటే ప్రభుత్వ కట్టడాలు, వ్యవసాయదారులు వేళ్ళే మార్గాలని చూడకుండా అక్కడా ఇక్కడా అని చూడకుండా ఇసుకను తవ్వేసి వైకాపా నేతలు వెనకేసుకున్నారు.ఎదిరించేవారిపై కేసులు బూచి చూపించేవారు.అందుకే సమయంకోసం జనం ఎదురు చూసారు.సార్వత్రిక ఎన్నికల్లో వైకాపాను చెంపచెల్లు వినిపించారు.మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమం ద్వారా ప్రతి గడపకు వెళ్ళిన యనమల దివ్య నిబద్ధతను ఒడిసిపట్టినదివ్యను జననేత్రిగా ఎంచుకున్నారు ఓట్ల వర్షం కురిపించారు.ఎమ్మెల్యేగాగెలిపించారు.ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చే దిశగా ఎమ్మెల్యే యనమల దివ్య మూడునెలల సుపరిపాలన చూస్తున్న ప్రజలు శభాష్ దివ్యమ్మ అంటున్నారు గత పాలకుల హయాంలో వరదలకు వచ్చిన ఇసుకను వచ్చినట్టే మాయం చేసేసివారు.పాలకులు మారారు.జననేత్రిఅధికార పగ్గాలు అందుకుని సాగిస్తున్న నీతివంతమైన పాలనకు ప్రజలు జేజేలు పలుకుతున్నారు.ఇటీవల సంభవించిన వరదలకు తాండవ నది ఇసుక మేటలతో కళకళలాడ ుతుంది.ఇసుకపై అక్రమార్కుల కన్నేశారు.అయితేనదిలో పడికిలి ఇసుక తీసేందుకు ససేమిరా అంటున్న యనమల దివ్య ఉచిత ఇసుక విధానానికే కట్టుబడ్డారు.సొంత అవసరాలకు ఎడ్ల బళ్ళకే అనుమతి ఇచ్చిన ఆమెట్రాక్టర్లు కు





నో ఎంట్రీ అనేసారు..యనమల దివ్య నీతివంతమైన పాలనకు ఇసుక విధానమే దర్పణం పడుతుందని ప్రజలు అంటున్నారు

# వరద బాధితులకు విరాళం సేకరించిన కూటమి నేతలు

**అక్షరవిజేత,రామకుప్పం:-**
మండల పరిధిలోని రామకుప్పం లో జనసేన బిజెపి టిడిపి విజయవాడ వరద బాధితులకు విరాళం సేకరించారు ఇటీవల కురిసిన వరదల్లో అనేక ఇల్లులు నీట మునిగి చాలా నష్టం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ప్రతి ఒక్కరు చలించిపోయి తమ వంతు సహాయంగా రామకుప్పంలో విరాళాలు సేకరించారు ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు మానవత్వాన్ని చాటి వరద బాధితులకు సహాయం చేయాలని కోరారు 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వరద బాధితులకు సేవ చేయడానికి నడుం బిగించడం హర్ష నియామన్నారు భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల కోసం సేవ చేయడానికి కుప్పం నియోజకవర్గంలో ఎప్పుడు ముందుంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు



## నేత్రదానంపై అవగాహన పెరగడం అభినందనీయం: రెడ్ క్రాస్ ఛైర్మెన్ కెఆర్డి ప్రసాదరావు




**అక్షర విజేత:విజయనగరం ప్రతినిధి:**
తాను మరణించినప్పటికీ మరో ఇద్దరికి చూపునిచ్చే నేత్ర దానం ఎంతో గొప్పదని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కో%-%ఆర్డినేటర్ ప్రసాదరావు పేర్కొన్నారు. ఇటీవల కాలంలో నేత్రదానం పట్ల అవగాహన పెరగడం, పలువురు ముందుకు రావడం అభినందనీయం అని తెలిపారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వెర్యంలో ఐ డొనేషన్ సెంటర్ ద్వారా కార్నియాల సేకరణపై రోజురోజుకి అవగాహన పెరుగుతుందనీ అన్నారు. ఈవారంలోని వరుసగా నాలుగు రోజుల్లో మరణించిన అయిదు దేహముల నుండి, రెడ్ క్రాస్ ఆప్తల్మాలిక్ టెక్నీషియన్ రమణ, పది కార్నియాలను సేకరించి, విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ ఐ బ్యాంక్ కి పంపించారని తెలిపారు. ఈసందర్భంగా నేత్రదానానికి సహకరించిన కుటుంబీకులకు రెడ్ క్రాస్ సంస్థ తరఫున ఛైర్మెన్ ప్రసాద్ అభినందనలు తెలిపారు.

## వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలి

**అక్షర విజేత మైలవరం ప్రతినిధి**
ఇబ్రహీంపట్నం క్రీస్తు సంఘం ఇవాంజెలిస్ట్ నల్లమోతు విజయ రావు(చంటి) సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకోవాలని ఇబ్రహీంపట్నం ప్రసాద్ నగర్ క్రీస్తు సంఘం ఇవాంజెలిస్ట్ నల్లమోతు విజయ రావు (చంటి) అన్నారు. క్రీస్తు సంఘం ఆధ్వర్యంలో ప్రసాద్ నగర్ ప్రార్థన మందిరం నందు 300 మందికి దుప్పట్లు రగ్గులు టవల్స్ నగదు పంపిణీ చేశారు. అంతకుముందు కొండపల్లి శాంతినగర్ జి కొండూరు మండలం కౌలూరు గ్రామాల్లో 250 మందికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయరావు మాట్లాడుతూ.. అకాల వర్షాలకు కృష్ణమ్మ వరదలకు బుడమేరు వరదలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సకాలంలో స్పందించి ప్రజలను ఆదుకోవడం సంతోషం కలిగించిందన్నారు. దాతలు కూడా ముందుకు వచ్చి బాధితులని ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నల్లమోతు సువర్ణ ప్రసాద్, నల్లమోతు ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.



## అలరించిన ఉర్దూ సాహితసమ్మేళనం

**అక్షరవిజేత. నంద్యాల :**
ఆదివారం రాత్రి మస్జిద్-ఎ-రసూల్ లో నాతియా ముషాయిరా ఉర్దూ ప్రియులను అలరించింది. రాష్ట్ర ఇత్తేహాదుల్ ఉలమాల ఆధ్వర్యంలో జరిగిన ఉర్దూ గేయకారుల నాతియా ముషాయిరాకు హాఫీజ్ ముహమ్మద్ సలీం పర్వేజ్ అధ్యక్షత వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హైదరాబాదు పీఠాధిపతి సయ్యద్ హుస్సేన్ పీర్,మౌలానా అబ్దుల్ మజీద్ ఇత్తేహాదుల్ ఉలుమా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముఫ్తీ షఫీవుల్లా ఎం డి షాకీర్,మౌలానా నసీర్ అహమ్మద్ మౌలానా ఖలీల్ అహమ్మద్ మౌలానా ఇద్రీస్, ప్రముఖ జాతీయ స్థాయి ఉర్దూ గాయకులు యూపి ప్రతాప్ ఘఢ్ కు చెందిన హాఫీజ్ సిద్దీఖ్ హైదరాబాద్ ఖారి మౌలానా అబ్దుల్ రెహమాన్ నెల్లూరుకు చెందిన హాఫీజ్ ఉస్మాన్ మౌలానా జాకీర్ వెలుగోడు మౌలానా జావీద్ రషాది బెంగళూర్ మౌలానా రఫీ రషాది మౌలానా నయీం సిరాజి,మౌలానా హమ్మాద్ జిలానీ,యం.డి ఇమ్రాన్ సాఫ్టువేర్ ప్రముఖులు యస్.హుసేన్ ఇర్ఫాన్ అలి నంద్యాల ఉర్దూ కవులు పాల్గొని మధురమైన స్వరంలో ప్రవక్త ముహమ్మద్ (స) గుణగణాలు జీవిత ఘట్టాలు వివరించారు అనంతరం కవులకు శాలువా కప్పి మెమొంటోలతో ఘనంగా సత్కరించారు ఈ సంధర్భంగా హాఫీజ్ ముహమ్మద్ సలీం పర్వేజ్ మాట్లాడుతూ ఈ మూషాయిరాల ద్వారా ఉర్దూ భాషా ప్రోత్సహించే బడటమే కాక సాహిత్య మాధుర్యం ఆస్వాదించ బడుతుందనీ ప్రతీ సంవత్సరం నిర్వహించ బడుతుంది అని తెలిపారు.



## జూనియర్ బ్యాట్మెంట్ క్రీడా పోటీల్లో బహుమతులు పంపిణీ.....

**అక్షర విజేత కోటనందూరు.**
క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని అభినందనీయమని తుని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత యనమల రాజేష్ అన్నారు.అన్నవరంలో ఉత్సాహ భరితంగా మూడు రోజుల పాటుజరిగిన 9వ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ పోటీలు ముగిశాయి.ఈసందర్భంగా బహుమతుల ప్రదానోత్సవం అట్టహాసంగా జరిగింది.ముఖ్య అతిధిగా విచ్చేసిన యన మల రాజేష్ అన్నవరం దేవస్థానం ఈవో రామ చంద్రమోహన్ తో కలిసి బహుమతులు ప్రధానం చేసారు.ఈసందర్భంగా యనమల రాజేష్ మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, అయితేక్రీడా కారులు ఈపోటీల్లో చూపిన క్రీడా స్ఫూర్తిఅభినందనీయమనిఅన్నారు.ఈకార్యక్రమంలో మెరపల నర్సయ్య, సత్యసాయి హేచర్సీ ఎండి యాదాల రాజబాబు,యాదాల రామకృష్ణ పాల్గొన్నారు



# బనగానపల్లె లో ఘనంగా మీలాద్ ఉన్ నబీ వేడుకలు..

**అక్షర విజేత బనగానపల్లి**

మహమ్మద్ ప్రవక్త జన్మదినంగా భావించే మీలాద్ ఉన్ నబి పండుగ.అల్లాహ్ తరువాత ముస్లింలు అత్యధికంగా గౌరవించేది మహమ్మద్ ప్రవక్తనే. అందుకే ఇస్లాంలో ఆయనకు అంత గౌరవం. ఆ ప్రవక్త అనుసరించిన జీవనశైలినే ముస్లింలు ఆచరిస్తుంటారని అబ్దాల్ ఉసేని సాహెబ్ ఖాద్రి అన్నారు.బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్ బంక్ కూడలి నుండి ప్రధాన వీధులలో భారీ ర్యాలీలతో బయలుదేరిన ముస్లిం సోదరులు ఈ సందర్భంగా మత గురువు అబ్దాలల్ హుస్సేన్ ఖాద్రీ మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా మహమ్మద్ ప్రవక్త అడుగుజాడల్లో నడవాలని అయితే ముస్లింలు మహమ్మద్ ప్రవక్తపై భక్తితో మీలాద్ ఉన్ నబి పండుగగా ఆయన జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు.ఇస్లామిక్ కేలండర్ ప్రకారం రబీ ఉల్ అవ్వల్ 12వ రోజు అంటే సెప్టెంబర్ 16న మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజును జరుపుకుంటారని ప్రపంచంలో శాంతిపూర్వక మానవ సమాజాన్ని



నెలకొల్పేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ కృష్ణయ్య యాదవ్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు..

# ఘనంగా యువ పారిశ్రామికవేత్త పెనుమత్ససుబ్బరాజు జన్మదిన వేడుకలు

**అక్షర విజేత దేవరపల్లి**

తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గందేవరపల్లి మండలం యర్నగూడెం గ్రామంలో బస్టాండ్ ఆవరణలో ఆపద్బాంధవుడు మానవతావాది దాత సమాజ సేవాతత్పరులు తెలుగుదేశం పార్టీ నాయకులు.పెన్మెత్స సుబ్బరాజు జన్మదిన వేడుకలను తెదేపా జనసేన భాజాపా నాయకులు కార్యకర్తలుఅభిమానులు సుబ్బరాజుయూత్ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రు. కేకులు కట్ చేసి సుబ్బరాజుకు తినిపించారు అనంతరం మెమొంటోను అందజేశారు ఈ కార్యక్రమంలో గోపాలపురం జనసేన పార్టీ ఇన్చార్జి డి సువర్ణ రాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంద్రు అనిల్, ముళ్ళపూడి దొరైజి చౌదరి, గద్దె శ్రీనివాసరావు, బిక్కిన నాగరాజు, బల్లా సూర్య చక్రం, తదితర మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కూటమి శ్రేణులు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసారు.





# వరదల్లో నష్టపోయిన బాధితుల సహాయార్థం విరాళం అందించిన రాయలం జనసేన నాయకులు...

**రాయలం-1 ఉపాధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ, ఆర్య సిపుడ్స్ ,చింతలపాటి రాజంరాజు,కలిదిండి నరసింహరాజు...**

**బాధితులకు రూ 10 లక్షలు దాతల సహకారం : ఎమ్మెల్యే అంజిబాబు...**

**అక్షరవిజేత,భీమవరం:**

విజయవాడలో భారీ వర్షాలు వరదల వల్ల తీవ్రంగా నష్టపో యిన ప్రతి బాధితుణ్ని ఆదుకుంటాం దానికి దాతలు ముందుకు వచ్చి సహకారాలు అందించడం గొప్ప విశేషమని ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పలువురు దాతలు రూ 10 లక్షల 8 వేలు వరద బాధితుల సహాయార్థం విరాళాలు ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. జనసేన పార్టీ రాయలం-1 ఉపాధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ రూ 25 వేలు, ఆర్య సిపుడ్స్ రూ 2 లక్షలు, చింతలపాటి రాజంరాజు (రాజబాబు) రూ 2 లక్షలు, విశాఖపట్నంకు చెందిన కలిదిండి నరసింహరాజు రూ 1 లక్ష భీమవరం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రూ. 2 లక్షల 58 వేలు, తిరుమాని బలచంద్రరావు రూ. 50 వేలు, గోదావరి ప్రాజెక్ట్స్ ప్లానర్స్ అండ్ కన్ స్ట్రక్షన్స్ రూ 25 వేలు, డాక్టర్ నాగిడి హరిచంద్ర ప్రసాద్, నాగిడి వెంకట పద్మ రూ లక్ష 50 వేలను ఎమ్మెల్యే అంజిబాబుకు అందించారు. దాతలందిస్తున్న సహకారాలు అద్వితీయమని దాతలను ఎమ్మెల్యే అంజిబాబు అభినందించారు.కార్యక్రమంలో కొనిశెట్టి రామలింగే శ్వరరావు (లింగబాబు), మాగవు భగత్ సింగ్, యర్రంశెట్టి రాజేష్, సమ్మెట రాంజీ, టీడీపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వర్రావు, పొత్తూరి బాపిరాజు,



వబిలిశెట్టి రామకృష్ణ, రమేష్ బాబు, రైస్ మిల్లర్స్ ఆసోసియేషన్ సభ్యులు మానెపల్లి సత్యనా రయణ గుప్తా, తుమ్మలపల్లి శివ, బోండా సత్యనారయణ. కురిశేటి సత్యనారాయణ మూర్తి, కురిశేటి సాయి రామ్ కుమార్, కుర్మల రాజా, మానేపల్లి బధిరి, కుర్మాల పూర్ణ రావు, కొక్కిరాల ఫణి, తటవర్తి బాబీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి మిథున్ రెడ్డిని కలిసిన మండల వైసీపీ ప్రజా ప్రతినిధులు

**రామసముద్రం సెప్టెంబర్ 16 అక్షర విజేత.** ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ని మదనపల్లి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నిసార్ అహ్మద్ ని మండలం లోని వైసీపీ నాయకులు సోమవారం పుంగనూరు లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపి మిథున్ రెడ్డి మాట్లాడుతూ మీకు అండగా ఉంటానని ఆదర్యపడకన్నారు.ఎల్ల వేళలా అందుబాటులో ఉంటానన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్నానాయకులు మండల జడ్పీటీసీ రామచంద్రారెడ్డి,వైసీపీ సీనియర్ నాయకులు భాస్కర్ గౌడ్, కొండూరు కృష్ణా రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ నందకిషోర్ రెడ్డి,వైస్ ఎంపిపి రమణారెడ్డి,జై రాంరెడ్డి,బుడ్డా రెడ్డి,సుబ్బారెడ్డి, దొడ్డిపల్లి ఆనంద్,పాపిరెడ్డి,రమణ, చెంగప్ప, వెంకటేష్,రెడ్డివీరేగౌడ్,సర్దార్ భాష,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంపురం గంగిరెడ్డి నాని ఆధ్వర్యంలో ఘనంగా గ్రామీణ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్

**అక్షరవిజేత, పాయకరావుపేట.**

మండలంలోని ఎస్ నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన గ్రామీణ ప్రీమియం లీగ్ సీజన్ - 7 టోర్నమెంట్లో భాగంగా గత వారం రోజుల నుంచి మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్ కు ప్రత్యేక ఆహ్వానితులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గూటూరు శ్రీనివాసరావు పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేసారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతి గూటూరు శ్రీనివాసరావు, ద్వితీయ బహుమతి గంగిరెడ్డి నాని, తృతీయ బహుమతిని మహారాజ్ ఇవ్వడం జరిగింది. విద్యతో పాటు మానసిక ఆరోగ్య వికాసం కొరకు క్రీడలు ఎంతో అవసరమని ముఖ్య అతిధులుగా విచ్చేసిన నాయకులు తెలిపారు. యూత్ అందరూ చరవాణిలలో కాకుండా ఇటువంటి స్వచ్ఛమైన వాతావరణంలో క్రీడలు ఆడాలని క్రీడాకారులను ఉద్దేశించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పల్లెల మణికంఠ స్వామి, ఎస్ నర్సాపురం పంచాయతీ ప్రెసెడెంట్ మంచాల గోపి, టోర్నమెంటు నిర్వాహకులు రిషి , రమణ, విజయ్, బాలు, నానాజీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మొత్తం గంగిరెడ్డి నాని తనకు క్రీడల పట్ల ఉన్న అభిమానంతో ఏర్పాటు చేశారు.






# గణనాథుని ఊరేగింపుకు భారీగా తరలి వచ్చిన ప్రజలు భారీగా బందోబస్తు నిర్వహించిన పోలీసులు

**రామసముద్రం సెప్టెంబర్ 16 అక్షర విజేత.**

రామసముద్రం మండల కేంద్రంలో ఆంజనేయ స్వామి కాలనీ నందు ఏర్పాటుచేసిన గణనాధుని మండపం దగ్గర సోమవారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆంజనేయస్వామి కాలనీ యూత్ చిన్నలు పెద్దలు మహిళలు వైట్ టీషర్టు ధరించి ఆడుతూ పాడుతూ 50 మంది కళాకారులతో కీళ్ల గుర్రాలు, మెరికట్లు,తమాషా వేషధారణ బొమ్మలు,భారీ వేషధారణ బొమ్మ వీట నడుమ స్వామి వారి ఊరేగింపు చెక్ పోస్ట్ మీదుగా బస్టాండు సంత ఊరుకు ఊరేగింపు నిర్వహించారు. మండలంలో నే ఇంత భారీ ఎత్తున నిమర్జనం చేసేది ఆంజనేయ స్వామి కాలనీ వినాయకుడు నిమర్జనానికి ఓ ప్రత్యేకత ఉండటం విశేషం సమీపంలోని చెరువులో స్వామివారిని అంగరంగ వైభవంగా నిమర్జనం చేశారు.నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి అవాచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో



ఆంజనేయస్వామి కాలనీ యూత్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉట్లోత్సవం మహా గణపతి నిమార్జనం

**రామసముద్రం.సెప్టెంబర్ 16 అక్షర విజేత.** మండల కేంద్రంలోని గాజులనగరంలో ఆదివారం కనులపండవుగా గండోడి వీధి వినాయక స్వామిని అంగరంగ వైభవంగా పురవీధులలో ఊరేగించి యువతి యువకులు రంగులు చల్లుకుంటూ ఆడుతూ పాడుతూ స్వామి వారి నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గాజుల నగరం మరియు బండమీద వీధి వాళ్లు ఉట్లోత్సవం మరియు వినాయక నిమార్జనం జరిగింది. మేళతాళాల నడుమ పురవీదుల్లో ఊరేగింపు వైభవం గా జరిగింది.అనంతరం యువతి యువకులు రంగులు చల్లుకుని కొలా హాలంగా ఉట్టి కొట్టె కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీ వాసులు పెద్దలు ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. దిగివన్నలప్ప గారి పల్లి లో యువకులు గత పది రోజులుగా స్వామి వారిని పూజించి సోమవారం అంగరంగ వైభవంగా నిమర్జన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో స్వామివారిని ఊరేగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎలాంటి సంఘటనలు జరగకుండా ఎస్సై వెంకటసుబ్బయ్య పోలీస్ బందోబస్త్ నిర్వహించారు. సాయంత్రం చెరువులో స్వామి వారిని నిమార్జనం చేశారు.



